TGTEL/26/A4015

తెలంగాణ మంజీరా

సామాన్యుని చేతిలో అక్షర అస్త్రం తెలంగాణ మంజీరా

హైదరాబాద్ 02 ఎడిటర్ : సత్యనారాయణ 27 మంగళవారం అక్టోబర్ 2026 పేజీలు 4 సంపుటి:01 సంచిక : 167 తెలుగువారి పత్రిక..... మీ కోసం

ప్రధానిపై ఖర్గే వ్యాఖ్యలు..

02

తీవ్రంగా స్పందించిన రాంచందర్ రావు

-ప్రధాని తండ్రిని ఉద్దేశించి ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు

-తీవ్రంగా ఖండించిన తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు

-అధికారానికి దూరమవడంతో కాంగ్రెస్‌లో అసహనం అని వ్యాఖ్య

ప్రస్తుతానికి ఇరాన్‌పై దాడి లేదు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు

అక్టోబర్ 26(తెలంగాణ మంజీరా)

ఇరాన్‌పై సైనిక దాడులకు తాత్కాలిక విరామంఒప్పందమా, సైనిక చర్యా అనేది ఇంకా నిర్ణయించలేదన్న ట్రంప్ మధ్యవర్తులుగా ఖతార్, పాకిస్థాన్ దౌత్య ప్రయత్నాలుకీలకమైన హర్మూజ్ జలసంధి వద్ద కొనసాగుతున్న ఉద్రిక్తతలుఅమెరికా–ఇరాన్ దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై తక్షణ సైనిక దాడుల విషయంలో తాత్కాలికంగా వెనక్కి తగ్గుతున్నట్లు ఆయన సంకేతాలిచ్చారు. అయితే, ఈ వివాదాన్ని దౌత్యపరమైన ఒప్పందం ద్వారా పరిష్కరించాలా? లేక సైనిక చర్యతో ముగింపు పలకాలా? అనే అంశంపై ఇంకా ఎటువంటి తుది నిర్ణయం తీసుకోలేదని ఆయన స్పష్టం చేశారు.

నెల్లూరును దేశంలోనే నంబర్ 1 నగరంగా

తీర్చిదిద్దుతాం

మంత్రి నారాయణ

-2027 జూన్ 12 నాటికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తికి డెడ్‌లైన్ అన్న నారాయణ

-నగరాన్ని దోమల్లేని నగరంగా మార్చడమే లక్ష్యమని వెల్లడి

-గత ప్రభుత్వం 5 శాతం పనులు కూడా పూర్తి చేయలేదని విమర్శ

బీఆర్ఎస్‌సత్యదూరమైన ఆరోపణలు చేస్తోంది

ఎంపీ చామల

అక్టోబర్ 26(తెలంగాణ మంజీరా)

రాజకీయ లబ్ధి కోసమే బీఆర్ఎస్ విమర్శలు చేస్తోందని చామల ఆరోపణ రాష్ట్ర ప్రజలపై బీఆర్ఎస్ నేతలకు ప్రేమ లేదని విమర్శఎల్ నినో ప్రభావంపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయించిన ప్రభుత్వంతెలంగాణలో నెలకొన్న కరవు పరిస్థితులపై అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. కేవలం రాజకీయ లబ్ధి కోసమే బీఆర్ఎస్ నేతలు సత్యదూరమైన విమర్శలు చేస్తున్నారని భువనగిరి కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ప్రజలపై బీఆర్ఎస్ నేతలకు ప్రేమ లేదని, కేవలం రాజకీయాలే వారికి ముఖ్యమని ఆయన విమర్శించారు.

రాహుల్ గాంధీకి రేవంత్ రెడ్డి ఏటీఎం

కార్డులా మారారు

02

-రాహుల్ గాంధీకి తెలంగాణ ఒక ఏటీఎంగా మారిందన్న కేటీఆర్హామీలు గాలికొదిలి కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తోందని విమర్శ

-సీఎం రేవంత్ పాలనలో స్కామ్‌లు, అవినీతి పెరిగిపోయిందని ఆరోపణ

-2028లో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ధీమావ్యక్తం చేసిన కేటీఆర్

రాహుల్ గాంధీకి కోర్టులో

భారీ ఊరట..

అమిత్ షా కేసులో కీలక తీర్పు!

-అమిత్ షాపై వ్యాఖ్యల కేసులో రాహుల్ నిర్దోషిగా తీర్పు

-రాహుల్ వ్యాఖ్యలు పరువునష్టం కాదని కోర్టు స్పష్టీకరణ

-2018 కర్ణాటక ఎన్నికల ప్రచారంలో ఈ వ్యాఖ్యలు

02

అర్ణబ్ తుపాను: రేపు, ఎల్లుండి

అతి భారీ వర్షాలు..

గంట గంటకూ పరిస్థితి సమీక్షిస్తోన్న చంద్రబాబు బంగాళాఖాతంలో 'అర్ణబ్' తుపాను

-యానాం వద్ద ఈ నెల 28న తీరం దాటనున్న తుపాను

-కోస్తాంధ్రలోని 11 జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలకు అవకాశం

-ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టిన ప్రభుత్వం

-లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు

నెతన్యాహు ఓడిపోతే మార్పు సాధ్యమేనా

ఇజ్రాయెల్ యుద్ధాలు, భద్రతా విధానాలపై అసలు వాస్తవాలు!

అక్టోబర్ 26(తెలంగాణ మంజీరా)

ఇజ్రాయెల్‌లో రేపే సార్వత్రిక ఎన్నికలు ఎన్నికల బరిలో నెతన్యాహు, ఆర్మీ మాజీ చీఫ్ ఐజెన్‌కాట్ ఎవరు గెలిచినా పాలస్తీనా ప్రత్యేక దేశానికి నో చెప్పే అవకాశాలు ఇరాన్, హిజ్బొల్లా విషయాల్లో మారని కఠిన వైఖరిఅక్టోబర్ 27న (మంగళవారం) ఇజ్రాయెల్‌లో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ఆ దేశ భవిష్యత్తుకే కాకుండా మొత్తం పశ్చిమాసియా ప్రాంతానికే అత్యంత కీలకంగా మారాయి. దీర్ఘకాలంగా ప్రధానిగా ఉన్న బెంజమిన్ నెతన్యాహును గద్దె దించేందుకు ఐడిఎఫ్ మాజీ చీఫ్ గాడి ఐజెన్‌కాట్ నేతృత్వంలోని 'యషార్' పార్టీ తీవ్ర పోటీ ఇస్తోంది

మిగతా 2 లో

హైదరాబాద్‌లో అమిత్ షా పాదయాత్ర.. కాంగ్రెస్ ర్యాలీ

మరుసటి రోజే బీజేపీ కౌంటర్!



-నవంబర్ 2న హైదరాబాద్‌లో బీజేపీ పాదయాత్ర

-అమిత్ షా పాల్గొంటారని రామచందర్‌రావు ప్రకటన

-నవంబర్ 1న ఢిల్లీలో కాంగ్రెస్ 'ఓట్ చోరీ' ర్యాలీ

-ఎస్ఐఆర్‌పై బీజేపీ, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం

-ఓటర్ల పేర్ల తొలగింపుపై రేవంత్‌రెడ్డికి బీజేపీ నేత సవాల్

ఎన్టీఆర్ దూరదృష్టి ప్రశంసనీయం: ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్

-విజయవాడలో ఎన్టీఆర్ వర్సిటీ 40వ వార్షికోత్సవం

-ముఖ్య అతిథిగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

-విద్యా, వైద్య రంగాలకు ఎన్టీఆర్ సేవలను కొనియాడిన ఉపరాష్ట్రపతి

అక్టోబర్ 26(తెలంగాణ మంజీరా)

భవిష్యత్తులో డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నుంచి నోబెల్ బహుమతి గ్రహీతలు రావాలని భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ఆశాభావం వ్యక్తం చేశారు. వర్సిటీ 40వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యా, వైద్య, సంక్షేమ, సాంస్కృతిక రంగాలతో పాటు తెలుగు భాషాభివృద్ధికి దివంగత ఎన్టీ రామారావు అందించిన సేవలను ఆయన కొనియాడారు.

నెల్లూరును దేశంలోనే నంబర్ 1 నగరంగా

తీర్చిదిద్దుతాం

మొదటిపేజీ తరువాయి

నెల్లూరు నగరాన్ని దేశంలోనే నంబర్ వన్ నగరంగా తీర్చిదిద్దుతామని, అందుకు అనుగుణంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేస్తామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. 2027 జూన్ 12 నాటికి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేసి, నెల్లూరును దోమల్లేని నగరంగా మారుస్తామని ఆయన ప్రకటించారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నివాసంలో జరిగిన కూటమి పార్టీల ముఖ్య నేతల సమావేశంలో నారాయణ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో కేవలం 5 శాతం పనులు మిగిలి ఉన్నా అండర్‌గ్రౌండ్ పనులు పూర్తి చేయలేదని నారాయణ విమర్శించారు. ఖజానా ఖాళీగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి పనులకు వెంటనే నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధికి, ఇప్పటి కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న పనులకు తేడాను గమనించాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... మంత్రి నారాయణ నగరాభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తున్నారని, ఎమ్మెల్యే కోటంరెడ్డి ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నారని ప్రశంసించారు. కోటంరెడ్డి మాట్లాడుతూ... స్థానిక ఎన్నికల్లో ఓటమి భయంతోనే వైసీపీ నేతలు కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నారని, అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, జనసేన, బీజేపీ నేతలు కూడా పాల్గొని, నెల్లూరు అభివృద్ధికి కూటమి నేతలంతా ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

రాహుల్ గాంధీకి కోర్టులో

అక్టోబర్ 26(తెలంగాణ మంజీరా) మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి కోర్టులో ఊరట లభించింది. 2018లో కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన పరువునష్టం కేసులో ఉత్తర్‌ప్రదేశ్‌లోని సుల్తాన్‌పుర్ కోర్టు ఆయనను నిర్దోషిగా ప్రకటించింది. రాహుల్ చేసిన వ్యాఖ్యలు పరువునష్టం కలిగించేలా లేవని కోర్టు స్పష్టం చేసింది. సోమవారం తీర్పు వెలువడిన సమయంలో రాహుల్ స్వయంగా కోర్టుకు హాజరయ్యారు.కర్ణాటక ఎన్నికల ప్రచారంలో వ్యాఖ్యలు2018లో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో బెంగళూరులో జరిగిన సభలో అమిత్ షాపై రాహుల్ గాంధీ విమర్శలు చేశారు.బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న వ్యక్తిపై హత్య కేసు ఆరోపణలున్నాయని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు అమిత్ షా ప్రతిష్ఠకు భంగం కలిగించాయని ఆరోపిస్తూ బీజేపీ నేత విజయ్ మిశ్రా అదే ఏడాది ఆగస్టు 4న సుల్తాన్‌పుర్ కోర్టులో ఫిర్యాదు చేశారు. దీంతో రాహుల్‌పై క్రిమినల్ పరువునష్టం కేసు నమోదైంది. ఐదేళ్లకు పైగా సాగిన న్యాయపోరాటంఈ కేసులో విచారణకు హాజరు కావాలని 2023లో కోర్టు రాహుల్‌ను ఆదేశించింది. అనంతరం ఆయన కోర్టుకు హాజరై బెయిల్ పొందారు. రాహుల్ ప్రసంగానికి సంబంధించిన వాయిస్ నమూనాను పోల్చాలని ఫిర్యాదుదారు కోరినా, దిగువ కోర్టు ఆ అభ్యర్థనను తిరస్కరించింది. ఆ నిర్ణయాన్ని సవాలు చేస్తూ చేసిన పిటిషన్లను కూడా పైకోర్టులు కొట్టివేశాయి. తాజాగా తుది తీర్పు వెలువరిస్తూ రాహుల్ వ్యాఖ్యలు పరువునష్టం పరిధిలోకి రావని కోర్టు పేర్కొంది.ఈ కేసులో విచారణకు హాజరు కావాలని 2023లో కోర్టు రాహుల్‌ను ఆదేశించింది. అనంతరం ఆయన కోర్టుకు హాజరై బెయిల్ పొందారు. రాహుల్ ప్రసంగానికి సంబంధించిన వాయిస్ నమూనాను పోల్చాలని ఫిర్యాదుదారు కోరినా, దిగువ కోర్టు ఆ అభ్యర్థనను తిరస్కరించింది. ఆ నిర్ణయాన్ని సవాలు చేస్తూ చేసిన పిటిషన్లను కూడా పైకోర్టులు కొట్టివేశాయి. తాజాగా తుది తీర్పు వెలువరిస్తూ రాహుల్ వ్యాఖ్యలు పరువునష్టం పరిధిలోకి రావని కోర్టు పేర్కొంది. బెయిల్ పొందారు. రాహుల్ ప్రసంగానికి సంబంధించిన వాయిస్ నమూనాను పోల్చాలని ఫిర్యాదుదారు కోరినా, దిగువ కోర్టు ఆ అభ్యర్ధనను తిరస్కరించింది. ఆ నిర్ణయాన్ని సవాలు చేస్తూ చేసిన పిటిషన్లను కూడా పైకోర్టులు కొట్టివేశాయి. తాజాగా తుది తీర్పు వెలువరిస్తూ రాహుల్ వ్యాఖ్యలు పరువునష్టం పరిధిలోకి రావని కోర్టు పేర్కొంది.

హైదరాబాద్‌లో అమిత్ షా పాదయాత్ర..

కాంగ్రెస్ ర్యాలీకి మరుసటి రోజే బీజేపీ కౌంటర్!

అక్టోబర్ 26(తెలంగాణ మంజీరా)

తెలంగాణలో ఓట్ల తొలగింపు అంశంపై బీజేపీ, కాంగ్రెస్ మధ్య రాజకీయ పోరు మరింత వేడెక్కుతోంది. నవంబర్ 1న ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించనున్న 'ఓట్ చోరీ' వ్యతిరేక ర్యాలీకి మరుసటి రోజే హైదరాబాద్‌లో బీజేపీ పాదయాత్ర చేపట్టనుంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా నవంబర్ 2న ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. 'లోక్‌తంత్ర బచావో – అరాజకతా హటావో' (ప్రజాస్వామ్యాన్ని కాపాడండి – అరాచకాన్ని అడ్డుకోండి) నినాదంతో ఈ యాత్ర నిర్వహించనున్నట్లు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు వెల్లడించారు.ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్)పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని రామచందర్‌రావు ఆరోపించారు. రాష్ట్రంలో, దేశంలో అశాంతి సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ఆరోపణలకు సమాధానంగా ప్రజల్లోకి వెళ్లాలని బీజేపీ నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఓటర్ల పేర్లు తొలగిస్తున్నారన్న ఆరోపణలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రామచందర్‌రావు సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి స్వగ్రామం కొండారెడ్డిపల్లికి తనతో కలిసి రావాలని, అక్కడ ఓటర్ల జాబితా నుంచి ఎన్ని పేర్లు తొలగించారో పరిశీలిద్దామని అన్నారు. ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించినట్లు ఆధారాలున్న కనీసం పది మంది ఓటర్ల వివరాలను చూపించాలని తెలంగాణ కాంగ్రెస్ మంత్రులను కోరారు. అర్హులైన ఓటర్లు తమ పేర్లను మళ్లీ చేర్చుకునేందుకు అవకాశం ఉందని చెప్పారు. ఎస్ఐఆర్‌లో 13 కోట్ల మంది ఓటర్ల పేర్లు తొలగించారన్న ప్రతిపక్ష వాదనలో వాస్తవాలను పరిశీలించాలని రామచందర్‌రావు అన్నారు. ఆ సంఖ్యలో మరణించినవారు, చిరునామా మారినవారు, అందుబాటులో లేనివారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు నమోదు చేసుకున్నవారు ఉన్నారని పేర్కొన్నారు.నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ 'ఓట్ చోరీ' ఆరోపణలపై భారీ ర్యాలీ నిర్వహించనుంది. ఓటర్ల జాబితాల సవరణపై కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండగా, బీజేపీ ఆ ఆరోపణలను ఖండిస్తోంది. ఈ నేపథ్యంలో రెండు పార్టీల కార్యక్రమాలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రామచందర్‌రావు తెలంగాణలో వర్షాభావ పరిస్థితులు, నీటి కొరతను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ నేతలు ఢిల్లీ ర్యాలీకి వెళ్లడంపై కూడా విమర్శలు చేశారు. రాష్ట్రంలోని 600కు పైగా మండలాల్లో 300కుపైగా మండలాలు కరవు పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని, హైదరాబాద్‌లో రోజుకు సుమారు 8,000 వాటర్ ట్యాంకర్లకు బుకింగ్‌లు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

ప్రస్తుతానికి ఇరాన్‌పై దాడి లేదు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

అక్టోబర్ 26(తెలంగాణ మంజీరా)

అయితే, నెతన్యాహు ఓడిపోయి ఐజెన్‌కాట్ అధికారంలోకి వస్తే ఇజ్రాయెల్ చేపడుతున్న యుద్ధాలు, పాలస్తీనా ప్రాంతంలోని సమస్యలు పూర్తిగా ముగిసిపోతాయా? అంటే వర్తమాన పరిణామాలు, వ్యూహాత్మక విశ్లేషణలు లేదనే స్పష్టం చేస్తున్నాయి.నెతన్యాహుకు ప్రత్యామ్నాయంగా కనిపిస్తున్న గాడి ఐజెన్‌కాట్ మృదువైన నాయకుడేమీ కాదు. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ మాజీ చీఫ్‌గా ఆయన వ్యూహాత్మక మిలిటరీ సిద్ధాంతాలకు పేరుగాంచిన వ్యక్తి. 2006 లెబనాన్ యుద్ధంలో శత్రు స్థావరాలపై విపరీతమైన మిలిటరీ బలప్రయోగాన్ని సమర్థించిన 'డాహియా డాక్ట్రిన్' వెనుక ఉన్నది ఆయనే. స్వయంగా గాజా యుద్ధంలో తన కుమారుడిని, ఇద్దరు మేనల్లుళ్లను కోల్పోయినప్పటికీ, పాలస్తీనా ప్రత్యేక దేశ ప్రతిపాదనను (టూ–స్టేట్ సొల్యూషన్) ఆయన పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు. హమాస్ సైనిక రూపురేఖలను పూర్తిగా మట్టికరిపించాలన్నదే ఆయన ప్రధాన లక్ష్యం.ఇరాన్, గాజా, లెబనాన్‌లపై వ్యూహం మారదు!ప్రభుత్వం మారినంత మాత్రాన ఇజ్రాయెల్ ప్రాథమిక భద్రతా విధానాల్లో పెద్దగా మార్పులు ఉండకపోవచ్చని నిపుణులు భావిస్తున్నారుఇరాన్ అణు ముప్పు: నెతన్యాహు ఇరాన్ పాలక వ్యవస్థను కూల్చాలని గళమెత్తుతుంటే, ఐజెన్‌కాట్ దౌత్యం లేదా సైనిక చర్య.. దేనిద్వారా అయినా ఇరాన్ అణ్వాయుధాలు సాధించకుండా అడ్డుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.గాజా, హిజ్బొల్లా నియంత్రణ: గాజాలో శాశ్వత సైనిక ఉపసంహరణకు ఐజెన్‌కాట్ సిద్ధంగా లేరు. అయితే నెతన్యాహు కంటే ఐజెన్‌కాట్ అమెరికా, ఇతర పాశ్చాత్య దేశాల మద్దతుతో రాజీ మార్గాలు లేదా సంధి ఒప్పందాలకు కొంత సమయం ఇవ్వవచ్చు. లెబనాన్ సరిహద్దుల్లో హిజ్బొల్లా దాడులను తిప్పికొట్టే భద్రతా ప్రాంగణాల ఏర్పాటు వ్యూహం కొనసాగుతుంది.నిజంగా మారే అంశాలేమిటి? నెతన్యాహు ఓడిపోతే ఇజ్రాయెల్ విదేశాంగ, భద్రతా పరమైన వ్యూహాల్లో పెద్ద మార్పు రాకపోయినా, అంతర్గత రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటాయి.అతివాద పార్టీలకు చెక్: నెతన్యాహు కూటమిలోని ఇతమార్ బెన్–గ్విర్ వంటి అల్ట్రా–రైట్ మిలిటెంట్ నాయకుల ప్రాబల్యం ప్రభుత్వ నిర్ణయాలపై తగ్గుతుంది.అక్రమ స్థావరాలపై నియంత్రణ: వెస్ట్ బ్యాంక్‌లో అక్రమ యూదు స్థావరాల విస్తరణను, నివాసితుల హింసను అరికట్టేందుకు ఐజెన్‌కాట్ ప్రభుత్వం కొంత కఠినంగా వ్యవహరించే అవకాశం ఉంది.పాశ్చాత్య దేశాలతో సంబంధాలు: అమెరికా సహా ఐరోపా మిత్రదేశాలతో సత్సంబంధాలను పునరుద్ధరించుకోవడానికి కొత్త నాయకత్వం దోహదపడుతుంది.కొనసాగనున్న రాజకీయ అనిశ్చితి!పోల్స్ ఫలితాల ప్రకారం 120 సీట్లు ఉన్న క్నెసెట్‌లో 61 సీట్ల స్పష్టమైన మెజారిటీ నెతన్యాహు బ్లాక్‌కు కానీ, వ్యతిరేక కూటమికి కానీ అంత తేలిగ్గా వచ్చేలా లేదు. ఫలితంగా నాయకుడు మారినా లేదా మళ్లీ 'స్టేల్‌మేట్' ఏర్పడి ఉప–ఎన్నికలు వచ్చినా ఇజ్రాయెల్ భద్రతా విధానాలు, సరిహద్దు పోరాటాలు రాత్రికి రాత్రే ముగిసే అవకాశాలు తక్కువగానే ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.ఈ వార్త మీకు నచ్చిందా?.. నచ్చిన వార్తలను

అర్ణబ్ తుపాను: రేపు, ఎల్లుండి అతి భారీ వర్షాలు..

మొదటిపేజీ తరువాయి

బంగాళాఖాతంలో ఏర్పడిన 'అర్ణబ్' తుపాను నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గంట గంటకూ పరిస్థితిని సమీక్షిస్తూ, రాష్ట్ర యంత్రాంగాన్ని సర్వసన్నద్ధం చేస్తున్నారు. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా నివారించడమే లక్ష్యంగా ఆయన తన క్యాంపు కార్యాలయం నుంచి ఉన్నతాధికారులు, ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో వర్చువల్‌గా సమీక్షలు నిర్వహిస్తున్నారు. తుపాను గమనాన్ని, ప్రభుత్వ చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ కీలక ఆదేశాలు జారీ చేస్తున్నారు.భారత వాతావరణ విభాగం (×వీణ) హెచ్చరికల ప్రకారం, అర్ణబ్ తుపాను రేపటికల్లా తీవ్ర తుపానుగా బలపడి రాష్ట్రంపై ప్రభావం చూపనుంది. ఈ నెల 28వ తేదీన బాపట్ల–విశాఖ మధ్య యానాం వద్ద ఇది తీరాన్ని దాటే అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. తుపాను ప్రభావంతో రేపు మధ్యాహ్నం నుంచి ఉత్తర కోస్తాంధ్ర, కోనసీమ, ఉభయ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పలనాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు.ఈ నెల 28, 29 తేదీల్లో కొన్ని చోట్ల అత్యంత భారీ వర్షాలు కూడా నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు. తీరం వెంబడి బలమైన ఈదురు గాలులు వీస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రం తీసుకుంటున్న చర్యలను కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.లోతట్టు ప్రాంతాల ప్రజల తరలింపు, సహాయక చర్యలుతుఫాన్ నేపథ్యంలో ముంపునకు గురయ్యే లోతట్టు ప్రాంతాల ప్రజలను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు (షెల్టర్లకు) తరలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, దివ్యాంగులు, బాలింతలు, చిన్నారులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని నిర్దేశించారు. రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన 4,711 మంది గర్భిణీలను సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలకు తరలించే ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు సీఎంకు వివరించారు. ప్రభావిత జిల్లాల్లో వైద్య బృందాలను, అంబులెన్సులను సిద్ధంగా ఉంచాలని సూచించారు. సహాయక చర్యల కోసం రాష్ట్రంలో 7 ఎన్డీఆర్ఎఫ్, 8 ఎస్డీఆర్ఎఫ్ బృందాలను 11 జిల్లాల్లో మోహరించాలని, అదనపు బలగాలను ఎన్టీఆర్, విశాఖపట్నం జిల్లాల్లో రిజర్వ్‌లో ఉంచాలని ఆదేశించారు. మెరైన్ పోలీసులు, నౌకాదళం, కోస్ట్‌గార్డ్ సేవలను కూడా వినియోగించుకోవాలని దిశానిర్దేశం చేశారు.వ్యవసాయం, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టితుపాను వల్ల పంట నష్టం జరగకుండా చూడాలని, ఇప్పటికే కోత కోసిన ధాన్యాన్నిసురక్షిత ప్రాంతాలకు తరలించేలా రైతులకు సహకరించాలని వ్యవసాయ శాఖకు సీఎం సూచించారు. రాష్ట్రంలో సుమారు 1.82 లక్షల హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే తక్షణమే పునరుద్ధరించేందుకు సిబ్బందిని, సామగ్రిని సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు నిత్యావసరాలు, రేషన్ సరకులు అందుబాటులో ఉంచాలన్నారు.తుపాను గమనాన్ని బట్టి ప్రతి నాలుగు గంటలకూ ప్రజలకు హెచ్చరికలతో కూడిన బులెటిన్ జారీ చేయాలని సీఎం ఆదేశించారు. గత తుపానుల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని మరింత పకడ్బందీగా వ్యవహరించాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో వదంతులు వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. తుపాను తీవ్రతను బట్టి ప్రభావిత ప్రాంతాల్లోని విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించే అధికారాన్ని కలెక్టర్లకు అప్పగించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, మంత్రి నిమ్మల రామానాయుడు, ఆర్టీజీఎస్, విపత్తు నిర్వహణ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

ప్రధానిపై ఖర్గే వ్యాఖ్యలు..

అక్టోబర్ 26(తెలంగాణ మంజీరా)

ప్రధాని మోదీని ఉద్దేశించి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అంతటి సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న సీనియర్ నేత ఇంత దిగజారుడు భాష మాట్లాడటం అత్యంత విచారకరమని అన్నారు.హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన రాంచందర్ రావు... గత పన్నెండున్నర ఏళ్లుగా అధికారానికి దూరంగా ఉండటంతో కాంగ్రెస్ నేతల్లో తీవ్రమైన అసహనం కనిపిస్తోందని విమర్శించారు. ఆ నిరాశా నిస్పృహల నుంచే మోదీ తండ్రిని కూడా నిందిస్తూ ఖర్గే వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. ఖర్గే మాట్లాడిన సభలో వేదికపై ఉన్న నేతల కంటే కింద ఉన్న ప్రేక్షకులు చాలా తక్కువగా ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు.బీహార్‌లోని పాట్నాలో నిన్న జరిగిన ఓ కార్యక్రమంలో మల్లికార్జున ఖర్గే ప్రసంగిస్తుండగా... ఓ వ్యక్తి మోదీ ఓడిపోరంటూ నినాదాలు చేశారు. దీనికి స్పందించిన ఖర్గే.. 'మోదీ కా బాప్ భీ జాయేగా' (మోదీ అబ్బ కూడా దిగిపోవాల్సిందే) అంటూ వ్యాఖ్యానించారు.ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం రేపాయి. కేంద్ర హోం మంత్రి అమిత్ షా సహా పలువురు బీజేపీ నేతలు ఖర్గే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై పాట్నాలోని పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నేతలు ఫిర్యాదు కూడా చేశారు. దీంతో ఈ వివాదం మరింత ముదిరింది.

హీరోయిన్లతో కేటీఆర్ దుబాయ్ వెళ్లారు: వెంకట్ బల్మూర్

'రామ్ కేటీ', 'కే రామ్' పేర్లతో ప్రయాణించారని ఆరోపణ

అక్టోబర్ 26(తెలంగాణ మంజీరా)

కొడుకుపై ఒట్టేసి చెప్పాలని కేటీఆర్‌కు సవాల్‌కేసీఆర్, జగన్ భేటీపైనా పాత విషయాల ప్రస్తావనబీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ ఎమ్మెల్సీ వెంకట్ బల్మూర్ తీవ్రమైన వ్యక్తిగత ఆరోపణలు చేశారు. కేటీఆర్ తన పేరును మార్చుకుని ఇద్దరు హీరోయిన్లతో కలిసి దుబాయ్ వెళ్లారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. 'రామ్ కేటీ', 'కే రామ్' అనే పేర్లతో కేటీఆర్ ఇద్దరు హీరోయిన్లు, మరో ఇద్దరు ప్రముఖులతో కలిసి దుబాయ్‌కు వెళ్లారని ఆరోపించారు. ఎవరికీ దొరక్కుండా ఉండేందుకే హైదరాబాద్ నుంచి నేరుగా కాకుండా, బెంగళూరు, ఢిల్లీ మీదుగా ప్రయాణించారని పేర్కొన్నారు. తాను చెబుతున్నవి అబద్ధమైతే, తన కొడుకు మీద ఒట్టేసి చెప్పగలరా అని కేటీఆర్‌కు ఆయన సవాల్ విసిరారు.'రామ్ కేటీ', 'కే రామ్' అనే పేర్లతో కేటీఆర్ ఇద్దరు హీరోయిన్లు, మరో ఇద్దరు ప్రముఖులతో కలిసి దుబాయ్‌కు వెళ్లారని ఆరోపించారు. ఎవరికీ దొరక్కుండా ఉండేందుకే హైదరాబాద్ నుంచి నేరుగా కాకుండా, బెంగళూరు, ఢిల్లీ మీదుగా ప్రయాణించారని పేర్కొన్నారు. తాను చెబుతున్నవి అబద్ధమైతే, తన కొడుకు మీద ఒట్టేసి చెప్పగలరా అని కేటీఆర్‌కు ఆయన సవాల్ విసిరారు.డుకుపై ఒట్టేసి చెప్పాలని కేటీఆర్‌కు సవాల్‌కేసీఆర్, జగన్ భేటీపైనా పాత విషయాల ప్రస్తావనబీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ ఎమ్మెల్సీ వెంకట్ బల్మూర్ తీవ్రమైన వ్యక్తిగత ఆరోపణలు చేశారు.

రాహుల్ గాంధీకి రేవంత్ రెడ్డి ఏటీఎం కార్డులా మారారు

అక్టోబర్ 26(తెలంగాణ మంజీరా)

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీకి ఒక ఏటీఎంగా మారిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏటీఎం కార్డులా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో వరుస కుంభకోణాలు, అవినీతి జరుగుతున్నా రాహుల్ గాంధీ మౌనంగా ఉండటానికి కారణం.. ఇక్కడి నుంచి ఆయనకు ముడుపులు అందుతుండటమేనని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఖైరతాబాద్ నియోజకవర్గానికి చెందిన మైనారిటీ నాయకుడు జిబ్రాన్ షరీఫ్, తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు.రాహుల్ మౌనం వెనుక మర్మమదే దేశమంతా తిరుగుతూ 'ఛాత్రోంకీ గూంజ్' అంటూ ఉపన్యాసాలిచ్చే రాహుల్ గాంధీకి తెలంగాణలో అడుగుపెట్టే ధైర్యం లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు 420 హామీలిచ్చి, వెయ్యి రోజులు గడుస్తున్నా వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. "రాహుల్ గాంధీ అడ్రస్ లేకుండా పోయారు. తెలంగాణలో ఏం జరుగుతుందో ఆయనకు పట్టడం లేదు. ఎందుకంటే ఆయనకు అందాల్సినవి అందుతున్నాయి. అందుకే ఇక్కడి స్కామ్‌లపై, ప్రభుత్వ వైఫల్యాలపై నోరు మెదపడం లేదు" అని కేటీఆర్ ఆరోపించారు.ఎన్నికలకు ముందు హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో టీ స్టాల్ వద్ద కూర్చొని నిరుద్యోగ యువతకు ఉద్యోగాల గురించి భరోసా ఇచ్చిన రాహుల్ గాంధీ, ఇప్పుడు వారిని పూర్తిగా విస్మరించారని అన్నారు. మైనారిటీల కోసం ప్రత్యేక డిక్లరేషన్ ప్రకటించి, సంక్షేమానికి రూ. 4,000 కోట్లు కేటాయిస్తామన్న హామీని గాలికొదిలేశారని విమర్శించారు. ఆసరా పెన్షన్‌ను రూ. 4,000కు పెంచుతామని, రైతులకు ఎకరానికి రూ. 15,000 ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి, ఇప్పుడు మాట తప్పారని మండిపడ్డారు.ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సింది పోయి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిట్లతో, అక్రమ కేసులతో బెదిరిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి పాలనలో వరుస కుంభకోణాలు వెలుగులోకి వస్తున్నాయని, ముఖ్యంగా ఆయన కుటుంబ సభ్యులకు సంబంధించిన భూ వ్యవహారాలు అనుమానాస్పదంగా ఉన్నాయని అన్నారు. "సుమారు రూ. 200 కోట్ల విలువైన ఐదు ఎకరాల భూమిని కేవలం రూ. 7 కోట్లకే తన తమ్ముడికి కట్టబెట్టారు. అమెరికాలో ఉంటున్న మరో సోదరుడికి సంబంధించిన రూ. 1,000 కోట్ల డీల్‌పై కూడా అనేక అనుమానాలు ఉన్నాయి. వీటిపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు వెల్లడించాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు. 2028లో కేసీఆరే మళ్లీ సీఎంఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య మతపరమైన విభజనలు సృష్టిస్తుంటే, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను దోచుకుంటుందని కేటీఆర్ అన్నారు. దేశంలో ప్రధాని మోదీని ఎదుర్కొనే సత్తా కాంగ్రెస్‌కు లేదని, తెలంగాణ ప్రయోజనాలను కాపాడే ఏకైక శక్తి బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని తెలిపారు. "ఇంకో ఏడాదిన్నరలో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం. 2028లో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారు. తెలంగాణను తిరిగి దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం" అని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

'నేను చస్తేనే బిల్లులు ఇస్తారా?'.. సొంత ప్రభుత్వంపై కాంగ్రెస్ ఎమ్మెల్యే ఫైర్!

అక్టోబర్ 26(తెలంగాణ మంజీరా)

తెలంగాణలో సొంత ప్రభుత్వంపైనే కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తన నియోజకవర్గంలో పూర్తయిన అభివృద్ధి పనులకు బిల్లులు విడుదల చేయడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను చస్తే గానీ బిల్లులు చెల్లించరా? అంటూ ప్రశ్నించారు. అవసరమైతే 30 వేల మందితో కలిసి ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని హెచ్చరించారు.మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గానికి చెందిన అనిరుధ్‌రెడ్డి సోమవారం రాజాపూర్ మండలంలోని రంగారెడ్డిగూడ, గుండ్లపొట్లపల్లి సహా పలు గ్రామాల్లో పర్యటించారు. స్థానికుల సమస్యలను తెలుసుకున్న అనంతరం మీడియాతో మాట్లాడారు. తన నియోజకవర్గంలో పూర్తయిన పనులతో పాటు ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ మంజీరా

27 మంగళవారం అక్టోబర్ 2026

ప్రజావాణిలో ఫిర్యాదుల పరిష్కారం

పిర్యాదులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ సంగీతతో కలిసి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 49 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. వీటిలో సంగారెడ్డి డివిజన్ కు 9, నారాయణఖేడ్ డివిజన్ కు 2, జహీరాబాద్ డివిజన్ కు 3 ఫిర్యాదులు అందగా,కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కి 35 ఫిర్యాదులు అందాయని, అందోల్ డివిజన్ నుంచి ఎలాంటి ఫిర్యాదులు అందలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పోలీసు ఫ్లాగ్ డే వారోత్సవాలు

పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యాసరచన పోటీలు

పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి రివార్డులు

జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

పోలీసు అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 నుంచి 31 వరకు నిర్వహించే పోలీసు ఫ్లాగ్ డే వారోత్సవాల్లో భాగంగా, సోమవారం సెయింట్ ఆంథోనీ హైస్కూల్, శాంతినగర్‌లో పోలీసు అధికారులు, సిబ్బందికి వివిధ అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోలీసు అధికారులకు "పౌరుల మన్ననలు పొందేందుకు పోలీసులు చేయాల్సిన కృషి, కింది స్థాయి పోలీసు వ్యవస్థను బలోపేతం చేయడం" అనే అంశంపై, పోలీసు సిబ్బందికి "ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు పోలీసుల నుంచి ఎలాంటి సేవలను ఆశిస్తున్నారు?", "పోలీసు అధికారుల జీవితాల్లో సోషల్ మీడియా పాత్ర -- దాని వ్యసనాన్ని అధిగమించి వ్యక్తిగత, సామాజిక ప్రయోజనాల కోసం సద్వినియోగం చేసుకోవడం ఎలా?" అనే అంశాలపై పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు మొత్తం 34 మంది హాజరయ్యారని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మూడు వ్యాసాలను రివార్డుల కోసం ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా, విద్యార్థినీ విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్న వ్యాసరచన పోటీల్లో "సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరికట్టడంలో పోలీసుల పాత్ర", "తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర", "సైబర్ నేరాల నివారణలో పోలీసులు, పౌరుల పాత్ర", "డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర -- విద్యార్థులు మాదకద్రవ్యాలకు ఎలా దూరంగా ఉండగలరు?" వంటి అంశాలపై రాసిన వ్యాసాలను పరిశీలించి, ఉత్తమ వ్యాసాలను ఎంపిక చేసి విజేతలకు రివార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు.

పోక్సో చట్టం పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

-జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్

అక్టోబర్ 26 (తెలంగాణ మంజీరా)

పోక్సో చట్టం పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. సోమవారం పాన్ ఇండియా సురక్షిత్ బచపాన్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని జడ్పీ హైస్కూల్ బాలికల లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల ఇరవై ఆరవ తేదీ నుంచి ముప్పై ఒకటి వరకు పోక్సో చట్టం పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. పద్దెనిమిది సంవత్సరాల లోపు బాల బాలికలకు పోక్సో చట్టం వర్తిస్తుందని, చట్టంలో పొందుపరిచిన అంశాల ఆధారంగా బాల బాలికలకు రక్షణ ఉంటుందని తెలిపారు. సోషల్ మీడియా పట్ల అమ్మాయిలు అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల వలలో పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బాలికలకు ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే మండల న్యాయ సేవాధికార సంస్థ సంప్రదించినట్లయితే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వొడ్నాల రవీందర్, ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఆవుల శివకృష్ణ, న్యాయవాదులు ఆకారపు సరోత్తం రెడ్డి, బొయిని భూమయ్య, సామల రాజేంద్ర ప్రసాద్, వేముల స్నేహ, స్కూల్ ప్రిన్సిపాల్ దివాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

నాలుగు జాతీయ ఇన్స్ స్పైర్ ప్రాజెక్టుల ప్రదర్శన

-అంతర్జాతీయ స్థాయి జపాన్ కి రెండు ప్రదర్శనలు ఎంపిక-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, డిఇవో రోహిణి

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

12వ ఇన్స్పైర్, అవార్డులు 2023-24, 2024-25 నకు సంబంధించిన జాతీయస్థాయి పోటీలు ఈ నెల12 నుండి 14 వరకు న్యూఢిల్లీ లోని భారత్ మండపం ప్రాంగణం నందు తెలంగాణ రాష్ట్రం నుండి 52 ప్రాజెక్టులు వివిధ జిల్లాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. టాప్ 60కి తెలంగాణ నుండి ఐదుగురు విద్యార్థులు ఎంపిక కాగ, సంగారెడ్డి జిల్లా నుంచి నలుగురు జాతీయ స్థాయిలో పాల్గొన్నారు. ఇద్దరు విద్యార్థులకు టాప్ 60 కి,అంతర్జాతీయ స్థాయికి ఎంపీ కావడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. జిల్లా నుండి సాయి మేఘన, ఆరిజిన్ టెక్నో స్కూల్, పటాన్ చెరు మిరియాల స్ప్రే కంటి చూపును తాత్కాలికంగా అడ్డుకునే ఎల్ ఈ డి లైట్లతో కూడిన అల్లర్ల నిరోధక కవచం సంబంధించిన ప్రయోగం. పూర్ణిత్ రెడ్డి, భారతీయ విద్యాభవన్ బిహెచ్ఎల్, కృతిమ మేధస్సు సహాయం, రుద్ర శరణ్య, పాయనీర్ స్కూల్, గృహ అవసరాల కోసం బహుళ ప్రయోజనాల వస్తు రవాణా సాధనం. ఆయుష్ కుమార్ ఉపాధ్యాయ, సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్, వడక్ పల్లి, అమీన్పూర్, టాక్ గురు సమాచార మార్పిడిలోని అడ్డంకులను అధిగమించడం దృష్టిలోపం ఉన్నవారికి సహాయం చేసే పరికరం చేయడం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ కూడ భవిష్యత్ లో మంచి శాస్త్రవేత్తలుగా మన సంగారెడ్డి జిల్లాకు మంచి పేరును తీసుకొని రావాలని, అదేవిధంగా సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలకు శాస్త్రీయపరమైన నూతన ఆవిష్కరణలు చేసి దేశానికి ఉపయోగపడే శాస్త్ర వేత్తలుగా స్థిరపడాలని అన్నారు. అంతర్జాతీయ స్థాయికి ఎంపికైన సాయి మేఘన, పూర్ణిత్ రెడ్డి, ఆయుష్, రుద్ర శరణ్య విద్యార్థులకు, వారి యాజమాన్యానికి, గైడ్ టీచర్లకు, తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి ప్రశంసా పత్రం, శాలువా జ్ఞాపకతో అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎడి. శంకర్, ఎంఎంవో బాలయ్య, జిల్లా సైన్స్ అధికారికి పి.సిద్ధారెడ్డి, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ వెంకటస్వామి, ఆరిజిన్ పాఠశాల కరస్పాండెంట్ ప్రమోద్, అలేఖ్య, వేణుగోపాలరెడ్డి, పద్మావతి, అశ్విన్ కుమార్, వెంకటేష్ , రఘునందనరెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ దరఖాస్తులను పరిష్కరించాలి..!

-తప్పులకు తావులేకుండా ఓటరు జాబితా ఉండాలి-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు, అర్హత కలిగిన ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా ఓటరు జాబితాను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతి, ఫారం-6, 7, 8 దరఖాస్తుల పరిష్కారం, పెండింగ్ పనులపై సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు టి.ఎల్. సంగీత, ఆర్. పాండు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఫారం-6, 7, 8 దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో తప్పుగా మ్యాపింగ్ అయిన ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం అర్హతలను నిర్ధారించాలన్నారు.

అనర్హులుగా గుర్తించిన ఓటర్ల విషయంలో అనర్హతకు గల కారణాలను స్పష్టంగా నమోదు చేయడంతో పాటు, అందుకు సంబంధించిన ఆధారాలు, పూర్తి వివరాలను రికార్డుల్లో భద్రపరచాలని సూచించారు. అనర్హులుగా గుర్తించిన ఓటర్ల వివరాలను మరోసారి క్షుణ్ణంగా పునఃపరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శకత, నిబంధనల అమలు, ఖచ్చితత్వానికి ప్రాధాన్యతనిస్తూ పెండింగ్ పనులన్నీ సకాలంలో పూర్తి చేయాలని ఆయన సూచించారు.

సురక్షిత్ బచ్పన్ అభియాన్

-దేశవ్యాప్త పాఠశాలల అవగాహన -జిల్లా న్యాయ సేవాధికార సంస్థ

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

సురక్షిత్ బచ్పన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ పాఠశాలల్లో బాలల భద్రత, హక్కులు, రక్షణ, సంక్షేమంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు దేశవ్యాప్త పాఠశాలల అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో జిల్లాకు చెందిన న్యాయమూర్తులు పాల్గొని విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రథమ అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి కె. జయంతి సంగారెడ్డిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడవ అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి మాధవి కృష్ణ లు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు పెద్దాపూర్ జిల్లా

పరిషత్ ఉన్నత పాఠశాల, సదాశివపేటలోని ప్రభుత్వ రవీంద్ర మోడల్ పాఠశాలలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాలలపై జరిగే హింస, వేధింపులు, దోపిడీ మరియు ఇతర అనుచిత చర్యల నుంచి వారిని రక్షించాల్సిన అవసరాన్ని వివరించారు. పిల్లలు తమ హక్కుల గురించి తెలుసుకోవాలని, ఏదైనా ప్రమాదకరమైన లేదా అసురక్షిత పరిస్థితి ఎదురైతే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసు అధికారులు లేదా సంబంధిత బాలల రక్షణ అధికారుల సహాయం తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా అదనపు సీనియర్ సివిల్ జడ్జి దీప్తి సంగారెడ్డిలోని బీవీఎం హైస్కూల్‌లో విద్యార్థులకు బాలల హక్కులు, వ్యక్తిగత భద్రత బాలల రక్షణపై అవగాహన కల్పించారు. అవసరమైన బాలలకు న్యాయ సహాయం, న్యాయ సలహాలు మరియు అవగాహన కల్పించడంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పోషించే పాత్రను కూడా వివరించారు. ప్రతి బాలుడు, ప్రతి బాలిక భద్రతతో జీవిస్తూ, స్వేచ్ఛగా విద్యను అభ్యసిస్తూ వాతావరణంలో ఎదగడానికి హక్కు కలిగి ఉన్నారు అనే సందేశాన్ని ఈ కార్యక్రమాల ద్వారా తెలిపారు.

కుత్బుల్లాపూర్‌లో అక్రమ బోర్‌వెల్స్ తవ్వకాలపై ఆరోపణలు!

-అనుమతులు లేకుండానే బోర్ల తవ్వకాలా?-క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టాలని స్థానికుల డిమాండ్-

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 26 (తెలంగాణ మంజీరా):

కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ పరిధిలో బోర్‌వెల్స్ తవ్వకాలు నిబంధనలకు అనుగుణంగా జరుగుతున్నాయా లేదా అన్న అంశంపై చర్చ మొదలైంది. అనుమతులు లేకుండానే బోర్లు వేస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు పెరుగుతున్న నిర్మాణాలు, నీటి అవసరాల నేపథ్యంలో భూగర్భ జలాల వినియోగం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పరిస్థితుల్లో నిబంధనలకు విరుద్ధంగా బోర్‌వెల్స్ తవ్వితే భూగర్భ జలాలపై ప్రభావం పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో రెవెన్యూ, భూగర్భ జలాల శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి, బోర్‌వెల్స్ తవ్వకాలకు అవసరమైన అనుమతులు ఉన్నాయా లేదా పరిశీలించాలని కోరుతున్నారు. నిబంధనల ఉల్లంఘనలు గుర్తిస్తే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో వాస్తవాలను పరిశీలించి, అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయనే ఆరోపణలపై స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.

గురునానక్ మందిర్ కమాన్ నిర్మాణానికి భూమిపూజ

-గురునానక్ మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు -టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

గత గురునానక్ జయంతి సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు పట్టణంలోని బ్రాహ్మణవాడలో రెండు కమాన్ల నిర్మాణానికి జగ్గారెడ్డి సోమవారం భూమిపూజ చేశారు. గురునానక్ మందిర్‌కు వెళ్లే ప్రవేశ మార్గంలో ఒకటి, మందిర్‌కు సమీపంలోని భవాని మందిర్ రోడ్డులో మరొక కమాన్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. అనంతరం గురునానక్ మందిర్‌ను సందర్శించిన జగ్గారెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మందిర్ ప్రతినిధులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వాటిని త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మందిరం ప్రాంగణంలో రావిచెట్టు కింద ఉన్న నాగదేవత ఆలయాన్ని అభివృద్ధి చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్‌కు జగ్గారెడ్డి సూచించారు. ప్రస్తుతం ఉన్న విగ్రహాలను యథాస్థానంలోనే ఉంచి అభివృద్ధి పనులు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిక్కు ప్రముఖులు డాక్టర్ సర్దార్ సురేందర్ గోపి సింగ్, సర్దార్ తేజేందర్ సింగ్, సర్దార్ స్వరణ్ సింగ్, సర్దార్ సత్‌పాల్ సింగ్, డాక్టర్ సర్దార్ భరత్ సింగ్, సిక్కు గురువు గురుదేవ్ సింగ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత సంతోష్, నాయకులు బొంగుల రవి, కూన సంతోష్, మహేష్ ముదిరాజ్, శ్రీహరి, సుదీప్, నరేన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన టీఎన్జీవోస్ జిల్లా కార్యవర్గం

రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ, కలెక్టర్ ప్రతీక్ జైన్ అభినందనలు

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

జిల్లా టీఎన్జీవోస్ సంఘానికి నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అభినందనలు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణతో పాటు ప్రభుత్వ పాలనలో ఉద్యోగులు మరింత సమర్థవంతంగా పనిచేసేలా నూతన కార్యవర్గం కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. టీఎన్జీవోస్ జిల్లా సంఘానికి నూతన జిల్లా అధ్యక్షులుగా మహ్మద్ జావిద్ అలీ, జిల్లా కార్యదర్శిగా వేల్పూరు రవి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీకాంత్ ఎన్నిక కావడం పట్ల మంత్రి, జిల్లా కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. నూతన కార్యవర్గం ఉద్యోగుల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ ఉద్యోగులకు, ప్రభుత్వానికి మధ్య సమన్వయ వారధిగా నిలవాలని సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని, ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధనకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ డబ్ల్యూ ఓ రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్, పంచాయతీ కార్యదర్శులు రాష్ట్ర అధ్యక్షులు బలరాం విజయలక్ష్మి, నాగమణి, ప్రమోద్ కుమార్ పట్టణ అధ్యక్షులు యాదవ రెడ్డి, సెక్రెటరీ వెంకట్, వెంకటేశం, నాగేశ్వరరావు, రామప్ప, కిరణ్, గౌస్ హాష్మి, నవాజ్, నర్సింలు, దుర్గయ్య, ఇమ్రాన్ ఖాన్, నజీర్ హైమద్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

జ్యోతిరావు పూలే నో అనుకోని చేస్తున్న వ్యాపారులు బంద్ చేయాలి

- చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్ -మున్సిపల్ హెచ్చరిక బోర్డు సైతం వదలని అక్రమార్కులు

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పక్కనగల స్వాతంత్ర సమరయోధుల విగ్రహావిష్కరణల పక్కన ఇక్కడ ఎలాంటి షెడ్డులు వేయకూడదని బోర్డు పెట్టిన కూడా వ్యాపారస్తులు ఫుట్పాత్ పైన స్థానిక విగ్రహాల వరకు అక్రమించుకున్నారని వెంటనే మున్సిపల్ కమిషనర్ తొలగించి అక్కడ స్థలాన్ని కాపాడాలని ప్రజలు కోరారు. గతంలో మున్సిపల్ అధికారులు తొలగించినప్పటికీ మళ్లీ అదే చోట షెడ్యూలు ఏర్పాటు చేసుకుంటున్నారని స్థానికులు అడ్డుకున్న కూడా వినడం లేదని వెంటనే మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మహిళల భద్రత సమాజ సమష్టి బాధ్యత

-హెచ్‌సీయూలో 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమం ప్రారంభం

-వేధింపులను ప్రశ్నించాలి.. మౌన ప్రేక్షకులుగా ఉండొద్దు: చారు సిన్హా

హైదరాబాద్,క్రైమ్ బ్యూరో అక్టోబర్ 26 (తెలంగాణ మంజీరా)

మహిళలపై వేధింపులు, వివక్ష, లింగ ఆధారిత హింసను అరికట్టడంలో పురుషులు, యువకులు క్రియాశీలకంగా వ్యవహరించాలని తెలంగాణ పోలీస్ మహిళా భద్రతా విభాగం డీజీ చారు సిన్హా ఐపీఎస్ పిలుపునిచ్చారు. మహిళల భద్రత, లింగ సమానత్వంపై అవగాహన కల్పించేందుకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) సామాజిక శాస్త్రాల విభాగంలో సోమవారం 'స్టాండ్ విత్ హర్' ప్రచార కార్యక్రమంలో భాగంగా రెండు రోజుల శిక్షకుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 27న కూడా కొనసాగనుంది.తెలంగాణ పోలీస్ మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో రుబరూ బృందం, హెచ్‌సీయూ మహిళా అధ్యయనాల కేంద్రం సహకారంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రారంభ కార్యక్రమంలో చారు సిన్హాతో పాటు శిక్షణ, విషయ రూపకల్పన విభాగాధిపతి ఆసియా షేర్వానీ, వీసీ ప్రొఫెసర్ జె. అనురాధ, రిజిస్ట్రార్ డాక్టర్ దేవేశ్ నిగమ్, సామాజిక శాస్త్రాల విభాగం డీన్ ప్రొఫెసర్ కె. సునీతారాణి, మహిళా అధ్యయనాల కేంద్రం అధిపతి ప్రొఫెసర్ దీపా శ్రీనివాస్ పాల్గొన్నారు.మౌనం కూడా తప్పుకు సహకరించినట్లే2026 మార్చిలో ప్రారంభించిన ఏడాది కాలపు ప్రచార కార్యక్రమం 'స్టాండ్ విత్ హర్' లక్ష్యం వేధింపులను చూసి మౌనంగా ఉండకుండా వాటిని ప్రశ్నించే బాధ్యతాయుతమైన వ్యక్తులను తయారు చేయడమేనని చారు సిన్హా వివరించారు. మహిళల భద్రత కోసం చేపట్టిన కార్యక్రమాల్లో ఫిర్యాదుల స్పందన పరిమితంగా ఉండటంతో, సమాజంలో అనుచిత ప్రవర్తన సాధారణంగా మారడానికి కారణాలను పరిశీలించాల్సి వచ్చిందని తెలిపారు."మనం మౌనంగా ఉన్నప్పుడు, ఆ తప్పులో మనకూ భాగస్వామ్యం ఉన్నట్లే" అని ఆమె పేర్కొంటూ, ఆన్‌లైన్ వేధింపులను సాధారణంగా తీసుకోకుండా ప్రశ్నించాలని, పురుషాధిక్య భావజాలం, లింగ వివక్షతో కూడిన ద్వంద్వ ప్రమాణాలను మార్చుకోవాలని సూచించారు. బాలురు, పురుషులు తమ భావాలను స్వేచ్ఛగా వ్యక్తపరచలేని పరిస్థితులను మార్చి, పరస్పర గౌరవం, సానుభూతి, సమానత్వంతో కూడిన వాతావరణాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు.ఇంటి నుంచే సమానత్వం ప్రారంభం కావాలిసామాజిక శాస్త్రాల విభాగం డీన్ ప్రొఫెసర్ కె. సునీతారాణి మాట్లాడుతూ, లింగ సమానత్వం విద్యాసంస్థలకే పరిమితం కాకుండా కుటుంబాల్లోనూ ఆచరణలోకి రావాలని అన్నారు. ప్రతి చోట ప్రజాస్వామ్య విలువలను ప్రోత్సహించాలని భావిస్తున్నప్పుడు, ఇంట్లో సమానత్వాన్ని ఎందుకు పాటించకూడదని ప్రశ్నించారు.ఈ శిక్షణలో ఉపన్యాసాలకే పరిమితం కాకుండా చర్చలు, అనుభవాల పంచుకోవడం, పరస్పర సంభాషణల ద్వారా లింగ వివక్షకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. శిక్షణ పొందినవారు తమ విద్యాసంస్థలు, సమాజాల్లోనూ ఈ సందేశాన్ని విస్తరించేలా కార్యక్రమాన్ని రూపొందించారు.మహిళల గౌరవం, భద్రత, సమానత్వం ప్రతి ఒక్కరి బాధ్యతగా మారేలా శిక్షణ పొందిన వ్యక్తులతో విస్తృత నెట్‌వర్క్‌ను నిర్మించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని మహిళా భద్రతా విభాగం వెల్లడించింది.

విశ్రాంత ఐపీఎస్ అధికారి భార్య హత్య కేసు ఛేదింపు

-నేపాల్‌కు చెందిన నలుగురు నిందితుల అరెస్ట్.. రూ.51,130 నగదు స్వాధీనం

-ఐదు నెలల పాటు పలు రాష్ట్రాల్లో గాలింపు.. మరో దోపిడీకి పన్నిన పథకానికి అడ్డుకట్ట

హైదరాబాద్ అక్టోబర్ 26 (తెలంగాణ మంజీరా)

హైదరాబాద్‌లో సంచలనం సృష్టించిన విశ్రాంత ఐపీఎస్ అధికారి రాయ్ వినయ్ రంజన్ భార్య తనుజ రంజన్ హత్య, దోపిడీ కేసును నగర పోలీసులు ఛేదించారు. నేపాల్‌కు చెందిన అంతర్రాష్ట్ర ముఠాలోని ఒక మహిళ సహా నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.51,130 నగదుతో పాటు కీలక ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ నగర పోలీసుల ప్రత్యేక దర్యాప్తు బృందం (ఎస్ఐటీ), జూబ్లీహిల్స్ పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించారు.మే నెలలో దారుణ హత్యమే 7, 8 తేదీల మధ్యరాత్రి జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రశాసన్ నగర్‌లో ఈ ఘటన జరిగింది. విశ్రాంత ఐపీఎస్ అధికారి నివాసంలో ఆయన భార్య తనుజ రంజన్‌ను చేతులు కట్టేసి, నోటిలో గుడ్డలు కుక్కి హత్య చేశారు. అనంతరం బెడ్‌రూమ్‌లోని బీరువాలను పగలగొట్టి సుమారు 225 గ్రాముల బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులను దోచుకెళ్లారు. ఇంట్లో పనిమనిషిగా పనిచేస్తున్న నేపాల్‌కు చెందిన ధర్మ అలియాస్ కల్పన పరారవడంతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.ఐదు నెలల పాటు వేటసీసీటీవీ ఫుటేజీ, మొబైల్ కాల్ డేటా ఆధారంగా పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. మే 22న ప్రధాన నిందితుడు సునీల్ బహదూర్ ఔజీ అలియాస్ సునీల్ పరియార్‌తో పాటు చోరీ సొత్తును కొనుగోలు చేసిన దిలీప్ బహదూర్ మిజార్ అలియాస్ సోనార్‌ను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 26 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.తదుపరి దర్యాప్తులో భాగంగా ప్రత్యేక బృందాలు బెంగళూరు, ముంబై, పూణే, సూరత్, పాట్నా, ఢిల్లీ, లక్నో తదితర ప్రాంతాల్లో గాలించాయి. భారత్–నేపాల్ సరిహద్దు ప్రాంతాల్లోనూ ఐదు నెలలకు పైగా నిఘా కొనసాగించాయి. చివరకు అక్టోబర్ 26న నాంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో మరో నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నాయి.అరెస్టయిన నిందితులు వీరేధర్మ తిరువా అలియాస్ కల్పన అలియాస్ భీమ్లా బిశ్వకర్మ (26), గణేష్ బి.కె. అలియాస్ దినేష్ థాపా (31), చంద్ర బహదూర్ తమంగ్ అలియాస్ రంజీత్ థాపా (44), గణేష్ బహదూర్ షాహీ (37)లను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరంతా నేపాల్‌కు చెందినవారు కాగా, కొందరు పూణేలో నివసిస్తూ పనులు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.మరో దోపిడీకి పథకంనిందితులు బెంగళూరు, ఢిల్లీల్లోనూ ఇదే తరహా దోపిడీలకు పథకం పన్నినట్లు దర్యాప్తులో వెల్లడైందని పోలీసులు తెలిపారు. వారి అరెస్ట్‌తో మరిన్ని నేరాలను అడ్డుకోగలిగామని పేర్కొన్నారు. ఈ కేసుతో పాటు వివిధ రాష్ట్రాల్లో నమోదైన పాత కేసుల్లో పరారీలో ఉన్న నిందితులపై ఐదు నాన్ బెయిలబుల్ వారెంట్లను కూడా ఎస్ఐటీ అమలు చేసింది. ఎనిమిది దోపిడీ కేసులతో సంబంధం ఉన్న మరో అంతర్రాష్ట్ర నిందితుడిని సైతం అరెస్ట్ చేసినట్లు వెల్లడించింది. పనివారిని నియమించుకునేటప్పుడు అప్ర మత్తంగా ఉండాలిఇళ్లలో పనివారు, వంట మనుషులు, వాచ్‌మెన్లు, కేర్‌టేకర్లను నియమించుకునే ముందు వారి గుర్తింపు పత్రాలు, గతంలో పనిచేసిన వివరాలు, నివాస సమాచారం పరిశీలించాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో తప్పనిసరిగా పోలీస్ వెరిఫికేషన్ చేయించాలని, అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అత్యవసర సహాయం కోసం 100 లేదా 112కు, హైదరాబాద్ సిటీ పోలీస్ వాట్సాప్ హెల్ప్‌లైన్ 94906 16555కు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.